


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

బుధవారం 1 అక్టోబర్ 2025 | పేజీలు : 10


# కొత్త పరిశ్రమల స్థాపనకు గడువులోగా అనుమతులు మంజూరు చేయాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో పరిశ్రమల పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు టి.జి. ఐ పాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులను సమీక్షించి

# జిల్లాలో పారదర్శక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి




- రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- మూడు విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు
- రాజకీయ పార్టీలకు అవగాహన సమావేశాలు
- పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు
- ఎన్నికల పారదర్శకతకు మీడియా పాత్ర కీలకం
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్

# నేటి నుంచి తనిఖీలు షురూ.
# అమల్లోకి ఎన్నికల కోడ్.

పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది.

50 వేల రూపాయలకు అనుమతులు. అంతకు ఎక్కువ ఒక్క రూపాయి ఉన్న సీజ్.




గ్రామాలలో
ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

వ్యాపారస్తులు జాగ్రత్త పడాలి ఎందుకంటే ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నది కాబట్టి డబ్బుల విషయంలో జాగ్రత్తలు పాటించాలి.మీ వద్ద 50 వేల రూపాయల వరకు అనుమతులు అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్ చేస్తారు అధికారు. పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మ్నొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. జ

# శాస్త్రోక్తంగా సత్యసాయి దత్తాత్రేయ అభిషేక పూజలు

-భక్తి శ్రద్ధలతో భగవాన్ సత్యసాయి జయంతి ఉత్సవాలు

**నాగర్ కర్నూల్: సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు 2025 నవంబర్ 23 పురస్కరించుకొని ప్రతిరోజు ఇంటింటా సత్య సాయి నామస్మరణ, ప్రత్యేక భజనలు, దత్తాత్రేయ అభిషేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ తెలిపారు. 82వ,రోజు మంగళవారం టీచర్స్ కాలనీలోని రామచంద్రయ్య ఇంట్లో ప్రత్యేకంగా సత్య సాయి పూజలు నిర్వహించారు. సిద్దమంగళ స్తోత్రంతో దత్తాత్రేయునికి అభిషేక పూజలు విశేష ద్రవ్యాలతో నిర్వహించారు. సత్యసాయి అష్టోత్తర నియమావళి తో స్వామివారికి ప్రత్యేకంగా పుష్పాభిషేకం చేశారు. భక్తులు సామూహికంగా ప్రత్యేక భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు విభూతి ప్రసాదం, తీర్థ ప్రసాదాలు పంపిణీ



చేశారు.కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, సాయిబాబా, భాస్కర్, మన్యపు రెడ్డి, ప్రసాద్, సువర్ణ, శారద, శ్రీనివాసులు, రంగారావు, సాయిగీత, కృష్ణంరాజు, గాల్ రెడ్డి, సత్యనారాయణ, లింగం, శ్రీరాములు, రంగారెడ్డి, యాదమ్మ, వీణా, కమల, లలిత, సాయి భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



-పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతులకు



**నాగర్ కర్నూల్: సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలతో కలిసి ఎమ్మెల్యే దంపతులు బతుకమ్మ ఆడి సాంప్రదాయ పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ పాటలతో,నృత్యాలు చేసి వేడుకలో పాల్గొని మహిళల ఉత్సాహాన్ని పెంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక సొబగును ప్రతిబింబిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పండుగను ప్రజలతో కలిసి జరుపుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.

# 9వ రోజు దుర్గా దేవి అవతార రూపంలో దర్శిస్తున్న భక్తులు

దుర్గామాతకు బోనాలు వెళ్లిన ఖాజీపూర్ గ్రామస్తులు

అన్నదానం ఏర్పాటుచేసిన ధాత,దుబ్బ తిప్పన దంపతులు

?ఆకట్టుకున్న మహిళల బొడ్డెమ్మలు

?నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్30 :నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. హనుమాన్ దేవాలయం దగ్గర అమ్మవారి విగ్రహానికి దుర్గామాత మాలధారణ వేసిన భక్తుల ఆధ్వర్యంలో పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.దుబ్బా తిప్పన్నా దంపతులు



భక్తులకు, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అమ్మవారిని కొత్త చీరలు, పూలతో అలంకరించారు. మహిళలు భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజ చేశారు. మహిళలు అమ్మవారి విగ్రహం ముందు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మహిమలు బతుకమ్మ ఆటలు ఆడి బొడ్డెమ్మలు చేశారు. ఖాజీపూర్ గ్రామంలో మొదటి సారి దుర్గామాత ను పెట్టిన కమ్మరి మహిపాల్, సి.శ్రీనివాస్ లను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మాలధారణ భక్తులు, కమ్మరి మహిపాల్, సి.చంద్రప్ప, సి. శ్రీనివాస్, వడ్ల చారి, బి.శాంతకుమార్, వడ్ల నర్సిములు, లాలప్ప, ఉత్సాహ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధ వాహన పూజ



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** దసరా పర్వదినం సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ నేతృత్వంలో జిల్లా కేంద్రంలోని ఓల్డ్ ఎస్పీ కార్యాలయంలో మంగళవారం వాహన ఆయుధ పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, డిఎస్పీ శ్రీనివాస్ తో పాటు జిల్లా ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐలు దాదాపు 100 మంది పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

## నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు,

హోమ కార్యక్రమాలు, బోనాల సమర్పణ..



**వెల్దండ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 30:** దేవి నవరాత్రులు ఎనిమిదవ రోజు సందర్భంగా వెల్దండ మండలం, పెద్దాపూర్ గ్రామంలో మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పూజానంతరం దుగ్గపురం చంద్రమ్మ, భగవంతు మరియు కుటుంబ సభ్యులు హోమ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాల సమర్పణలో భాగంగా శివశక్తులు, గ్రామ మహిళలు బోనాలతో గ్రామంలోని బొడ్రాయి, పోతరాజు, కోట మైసమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపుగా వచ్చి శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో యువశక్తి యువజన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారికి బోనాలను సమర్పించారు. తర్వాత ధ్యాప వెంకటరెడ్డి మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సాయంకాల పూజ, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీ దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**మల్దకల్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి డివిజన్)** :దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 9వ,రోజు చాలా ఘనంగా జరిగాయి. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో మంగళవారం అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరించి ఆలయ పూజారి శ్రావణ్ విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిమణులు సామూహిక కుంకుమార్చన, భక్తి గీతాలు, కోలాటాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కులభాంధవులు, పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ కమిటీ అధ్యక్షులు దామ నరేష్ తెలిపారు.

# కలియుగంలో ధర్మం ఒక పాదంపైన, అధర్మం మూడు పాదాలపైనా నడుస్తున్నదని.పురాణాలు చెప్తాయి.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి.** స్థానిక సర్పంచ్ ఎన్నికల గ్రామాలలో నిలబడే అభ్యర్థులు పంచాంగాలు ముహూర్తాలు కచ్చితంగా చూసుకొని సమరానికి సై సిద్ధం ఉన్నారు. పురాణాల ఆనవాయుతులో వస్తున్న ఆచారాలను మూఢనమ్మకాలు అని తీసి వేయరాదు. ఎందుకంటే మనం పుట్టినప్పుడు జన్మ నక్షత్రము ఏ గడియలో ఉన్నదో తెలియదు. మూడు పాదాల అధర్మ నడకకు పెద్దపీట వేసే గ్రహమే రాహువు. చంద్రునికి ఉత్తర ధృవ బిందువుగా రాహువుంటే, దక్షిణ ధృవ బిందువుగా కేతువుంటాడు. నవగ్రహాలలో రాహు కేతువులు మినహా మిగిలిన ఏడూ గ్రహాలూ గడియారంలో ముళ్ళువలె సవ్య దిశలో సంచారంలో ఉంటాయి. కాని రాహు కేతువులు అపసవ్య సంచారంలో ఉంటాయి. రాహువు ఉన్న రాశికి, ఏడవరాశిలో కేతువు ఉంటాడు. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాలలో నిలబడే అభ్యర్థులు కచ్చితంగా ముహూర్తాలు చూసుకొని నామినేషన్లు వేసుకోవాలి. ప్రపంచ రాజకీయ రంగాన్ని పరోక్షంగా శాసించే వాడే రాహువు. దీనికి తోడు నూతన అంశాలపై దృష్టి ఉంచి విశేష విజ్ఞానానికి బాటలను వేసేవాడు కూడా రాహువే. ప్రపంచంలో ఆధునిక విజ్ఞాన శాస్త్రం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతున్నదంటే, కేవలం రాహు అనుగ్రహమని చెప్పటంలో అతిశయోక్తి లేదు. లోక కల్యాణానికి పునాదులు వేసే విజ్ఞాన శాస్త్రానికి సారధిగా రాహువు ఉండటం నాణేనికి ఒకవైపు అంశం. అదేవిధంగా నాణేనికి రెండవ వైపున విజ్ఞాన శాస్త్రంలోనుంచే విశ్వ వినాశనానికి ప్రేరణ కారకత్వాన్ని ఇచ్చేవాడు కూడా ఛాయా గ్రహమైన రాహువే. మానసిక, శారీరక, ఆర్థిక, కుటుంబ, నేత్ర, దంత, సోదర, సోదరీ, వృత్తి, వ్యాపార, ఆరోగ్య, వాహన, గృహ, మాతృ, సంతాన, దాంపత్య, పితృ, ఆయు స్థాన అంశాలన్నిటీ లోను అనుకూలంగా, ప్రతికూలంగా ఫలితాలను తనికిష్టమైన రీతిలో ఇచ్చే ఏకైక గ్రహమే రాహువు. ఉగ్రవాద, తీవ్రవాద చర్యలు, ఆకాశ మార్గంలో విమాన ప్రమాదాలు, దానితో పాటు రిమోట్ తో పేల్చే ప్రమాదాలు, ఎత్తైన ప్రాంతం నుంచి దిగువకు పడిపోయే ఘోర ప్రమాదాలు, నూతన వైరస్ క్రిముల ఉత్పత్తితో పాటు అనేకానేక అంశాలన్నీ రాహు ప్రాబల్యం వలెనే జరుగుతుంటాయి. ఇతర గ్రహాలు రాజయోగం ఇచ్చినా, తారుమారు చేయగలడు. అందలం ఎక్కించగలడు. భూస్థాపితం చేయగలడు. గ్రహస్థితి బలహీనమైనప్పుడు మానవుడు ఎంత ప్రతిభాశాలి అయిననూ విధి వంచితుడు కాక తప్పదు. రాజకీయ రంగంలోనే ఇలాంటివి తరచుగా కనపడుతుంటాయి. వ్యక్తికి అంగబలం, అర్థబలంతో పాటు ప్రజలందరూ కూడా జేజేలు పలికిననూ రాహు, కేతువుల అనుగ్రహం లేని కారణంగానే నామినేషన్ల తదుపరి చేసే స్క్రూట్నీతో పేరు గల్లంతవుతుంది. స్వల్ప అవయోగాలవ లెనే విశేష రాజయోగాలు ఉన్ననూ దెబ్బతినేవారు అనేకమంది ఉన్నారు. ముక్కు మొహం తెలియని వారు ఒక్కోసారి అనుకోకుండా ఎన్నికలలో



గెలవటము, ఉన్నత పదవులు అలంకరించటము జరుగుతుంది. ఇలాంటి యోగాలని అనుకోకుండా అందించేవాడే రాహువు. ముఖ్యంగా రాజకీయ రంగము, విజ్ఞాన శాస్త్ర రంగములపై అనుకూల స్థితి ఏ స్థాయిలో ఉంటుందో, దానికంటే రెట్టింపుగా ప్రతికూల పంజాలు ఇవ్వటంలో రాహువుకి సాటి ఎవ్వరూ రారు. ఇంకా ఈ రెండు రంగాలను గురించి కొంత లోతుగా చర్చించుకుందాం. సప్త గ్రహాలూ అనుకూలించక పోయినప్పటికీ రాహు, కేతువుల యోగాల వలన అనుకోకుండా అదృష్టం వరిస్తుంది. రాహు, కేతువులు ఇచ్చే యోగాలు శాశ్వతం కావు. అశాశ్వతాలే. కనుక ఈ అశాశ్వత రాజ యోగాలను పట్టుకొని, మన వ్యక్తిత్వాన్ని సరియైన స్థితిలో నియంత్రించుకుంటూ ఉంటుంటే రాహు, కేతువులిచ్చే అశాశ్వత యోగాన్ని శాశ్వతం చేసుకోవచ్చు. లేకుంటే మహారాజ సమానుడై భోగ భాగ్యాలతో జీవితం గడుపుతూ చివరకు ఆకాశ వీధులలో మరణం జరిగి అన్నీ అవయవాలు లేకుండా అంత్య క్రియలు జరగటం కూడా ఈ ఛాయా గ్రహల ప్రభావమేనని గుర్తించాలి. రాజకీయ అధికారానికి రాహువు కారకుడు. అంతేకాక అనువంశిక రాజకీయ వారసత్వానికి కూడా రాహువే కారకుడు. పొడవైన, అందమైన శిరోజాలు కావాలంటే రాహు ప్రీతి అవసరం. బంధన కారకత్వం కూడా రాహువు వలెనే జరుగును. బాంబు ప్రేలుడు, ఇతర విస్ఫోటనాలచే మరణానికి రాహువు కారకుడవుతాడు. కఠిన కారాగార యోగము, దీర్ఘకాల కారాగార వాసము, న్యాయ స్థానాలచే సమస్యలు, ఉగ్రవాదుల, తీవ్రవాదుల వలన వాటిల్లే సమస్యలు రాహువు యొక్క దుర్యోగములే. పదవులు, అత్యున్నత రాజకీయ జీవితం, రాజ్యాధికారము మొదలగు యోగములు పొందాలంటే జాతకునికి రాహు స్థితి ప్రధానంగా అనుకూలమై ఉండాలి. ఇట్టి రాహు అనుగ్రహానికి పరోక్షంగా గోధుమపిండి దీపారాధన ఎంతో మంచిది.

## కొత్త పరిశ్రమల స్థాపనకు గడువులోగా అనుమతులు మంజూరు చేయాలి

**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో పరిశ్రమల పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు టి.జి. ఐ పాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులను సమీక్షించి నిర్దేశిత గడువులోగా జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా చేయవలసిన పనులు మరియు మంజూరులను త్వరితగతిన



పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన వారికి 7, షెడ్యూల్ ట్రైబ్ చెందిన వారికి 14, మొత్తం 21 మందికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జి.ఎం.యాదయ్య, ఎల్.డి. ఎం.చంద్ర శేఖర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్దన్, కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ ఇంజనీర్ సాయి దివ్య, టి.జి. ఐ ఐ సి జోనల్ కార్యాలయం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు..



**కొల్లాపూర్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి.** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శమీ వృక్షం మండపం లోపల అమ్మవారిని అర్చకులు ప్రత్యేక పూజ నిర్వహించారు.అమ్మవారికి భక్తులు తీసుకువచ్చిన పట్టు వస్త్రాలతో పూలతో అలంకరించారు. మహిళలు భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజ చేశారు. తదుపరి మహిళలు అమ్మవారి విగ్రహం ముందు కుంకుమార్చనలు శివలింగమునకు టెంకాయ పాలతో అభిషేకాలు నీళ్లతో అభిషేకాలు సమర్పించుకున్న భక్తులు. కార్యక్రమంలో. కమిటీ సభ్యులు భక్తులు చిన్నారులు యువత తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**దుర్గాదేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు**







**కల్వకుర్తి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం లో గత తొమ్మిది రోజులుగా కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి మంగళవారం శ్రీ దుర్గా దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శనమిచ్చారు.ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, చండీ మహా హోమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవిలు తెలిపారు. అనతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం కోలాటాలు దాండియా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ లు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుంచి తనిఖీలు షురూ.అమల్లోకి ఎన్నికల కోడ్.

పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది.

50 వేల రూపాయలకు అనుమతులు. అంతకు ఎక్కువ ఒక్క రూపాయి ఉన్న సీజ్.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి.** గ్రామాలలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి వ్యాపారస్తులు జాగ్రత్త పడాలి ఎందుకంటే ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నది కాబట్టి డబ్బుల విషయంలో జాగ్రత్తలు పాటించాలి.మీ వద్ద 50 వేల రూపాయల వరకు అనుమతులు అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్ చేస్తారు అధికారు. పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే. ఎన్నికల అధికారులు ఐటీ జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును



కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.సరైన పత్రాలు ఉంటేనే అనుమతి.అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్ల వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.అధికారులకు చూపించాల్సిన ఆధారాలు.బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి.వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు,ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు.వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు అధికారుల సమర్పించాలి.

## నర్వలో దేవి మండపాల వద్ద ప్రత్యేక పూజలు

వద్ద అన్నదాన కార్యక్రమాలు



నర్వ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్లో, సరే మా దేవాలయం వద్ద నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన దేవి మాత విగ్రహం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలతో హోమాయజ్ఞ పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, అన్నదాన కార్యక్రమానికి అన్నదాతగా పోలీస్ చిన్న రాములు, సహకారులతో అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, విగ్రహాదాతగా దండు అయ్యప్ప, అందించడం జరిగిందని నిర్వాహకులు, తెలిపారు, ఈ పూజా కార్యక్రమాలలో ఉత్సాహకమిటీ సభ్యులు, పెద్దింటి ఆంజనేయులు, బుజ్జన్న, వెంకటయ్య, ఆటో మైబు, కురుమూర్తి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు,

## పదవి విరమణ పొందిన ఎస్ ఐ మాణిక్య నాయక్ ను సన్మానించిన జిల్లా ఎస్పీ




నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా పనిచేస్తు పదవి విరమణ పొందిన మాణిక్య నాయక్ ఎస్ఐ పదవీ విరమణ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జీవితంలో పదవి విరమణ పొందే రోజు పక్కాగా వస్తుందని ఇప్పటివరకు 42 సంవత్సరాలు సర్వీస్ ని పూర్తి పూర్తి చేసుకుని ఆరోగ్యంగా ఉన్నారని ఇకముందు కూడా ఫ్యామిలీతో,ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు,ఏవో కృష్ణయ్య, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గుణవర్ధన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన స్వప్న

-అభినందించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి




నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30ప్రజా జ్యోతి 2025 స్టేట్ అండ్ నేషనల్ లెవెల్ 36 వ, 40వ, జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో భాగంగా తిమ్మాజీపేట మండలం కొడవత్ తండాకు చెందిన స్వప్న అనే ప్రతిభావంతురాలు జాతీయ స్థాయి రన్నింగ్‌లో పాల్గొని రెండు బంగారు పతకాలను సాధించింది.స్వప్న విజయాన్ని పురస్కరించుకుని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి స్వప్నను సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి ఫోన్ ద్వారా స్వప్న విజయాన్ని తెలియజేసి,రాష్ట్ర ప్రభుత్వం నుండి మరింత ప్రోత్సాహాన్ని, సౌకర్యాలను కల్పించాలని,స్వప్న సాధన నియోజకవర్గానికి గర్వకారణమని,మా ప్రాంతం నుండి మరిన్ని ప్రతిభావంతులు దేశస్థాయి క్రీడల్లో వెలుగొందేలా అన్ని విధాల సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం రాము నాయక్ స్వప్న ఘనవిజయం సాధించినందుకు అభినందనలు తెలుపుతూ రూ.5000 బహుమతి అందించారు.ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ వెంకట్ రామ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాధవ్,మల్లయ్య గౌడ్, శంకర్,శ్రీనివాస్ బహదూరు,లక్ష్మి నారాయణ, గోవింద్ నాయక్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదవ రోజు దుర్గా దేవి అవతార రూపంలో దర్శనమిస్తున్న భక్తులు

అన్నదానం ఏర్పాటుచేసిన ధాత,మావిళ్ళపల్లి విమలమ్మ-మావిళ్ళపల్లి సత్యనారాయణ రావు దంపతులు

ఆకట్టుకున్న మహిళల బొడ్డెమ్మలు





చిన్నంబావి మండలం. సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. హనుమాన్ దేవాలయం దగ్గర అమ్మవారి విగ్రహానికి దుర్గామాత మాలధారణ వేసిన భక్తుల ఆధ్వర్యంలో పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మావిళ్ళపల్లి విమలమ్మ -మావిళ్ళపల్లి సత్యనారాయణ రావు దంపతులు భక్తులకు, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అమ్మవారిని కొత్త చీరలు, పూలతో అలంకరించారు. మహిళలు భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజ చేశారు.మహిళలు అమ్మవారి విగ్రహం ముందు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరము మహిళలు బతుకమ్మ ఆటలు ఆడి బొడ్డెమ్మలు చేశారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత మాలధారణ భక్తులు, బోయ రవణయ్య, జగ్గరి జనార్దన్, రెడ్డి ఎస్ శ్రీనివాసులు, ఉత్సాహ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్లకు ఎస్సీ మాదిగ సర్టిఫికెట్ ఇవ్వరాదు.....

తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన భూనీడు గ్రామస్తులు

నిజమైన ఎస్సీ మాదిగల కు మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్30: నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని భూనీడు గ్రామానికి చెందిన గ్రామస్తులు భూనీడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కు పోటీ చేసే అభ్యర్థులకు నిజమైన మాదిగ ఎస్సీలకు మాత్రమే ఈ అవకాశాన్ని కల్పించాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.గ్రామంలో కొందరు క్రిస్టియన్ గా ఉండి కూడా ఎస్సీ సర్టిఫికెట్ పొంది ఉన్నారని వారు తెలిపారు. క్రిస్టియన్ గా ఉండి ఎస్సి సర్టిఫికెట్ పొందిన వారిని గుర్తించి వారి యొక్క సర్టిఫికెట్ను రద్దు చేయాలని మంగళవారం రోజు కొత్తపల్లి మండలంలోని తాసిల్దార్ గారికి మరియు ఎంపీడీవో గారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గోకరప్ప కొట్ల రవి బొబ్బిలి సుధాకర్ రెడ్డి హనుమంత్ రెడ్డి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కోడ్ పకడ్బందీగా అమలు చేయాలి

: కలెక్టర్ విజయేందిర బోయి

– ఎం.పి.టి. సి, జడ్.పి.టి.సి, గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల మోడల్ కోడ్ అమలు పై నోడల్ అధికారులు, ఎం .పి.డి.ఓ లు, తహశీల్దార్ లు, ఎఫ్.ఎస్.టి, ఎం.పి.ఓ, సహాయ ఎన్నికల వ్యయ పరిశీకుల తో వెబెక్స్ సమావేశం నిర్వహణ



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ, గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ సోమవారం విడుదలైన దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమానవళి పకడ్బందీగా అమలు కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వి.సి కన్ఫరెన్స్ హాల్ నుండి మంగళవారం ఎం.పీ.డీ.ఓలు, తహశీల్దార్ లు, ఎఫ్.ఎస్.టి.బృందాలు, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వెబెక్స్ సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల వ్యయం, ఇతర అంశాలపై వివరించారు. ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది నిష్పక్ష పాతం గా ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు రాజకీయ పార్టీలకు సంబంధించిన హొర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. ఎఫ్.ఎస్.టి.టీమ్ లు సమర్థంగా పని చేయాలని సూచించారు విద్యుత్ స్తంభాలు,డివైడర్ ల పై పబ్లిక్ ప్రదేశాలలో కూడా రాజకీయ పార్టీల పోస్టర్ లు తొలగించాలని ఆదేశించారు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో, ఎం.పి.టి.సి, జడ్.పి.టి.సి.ఎన్నికలు రెండు విడతల్లో ఎన్నికల నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు సభలు,సమావేశాలు,ఊరేగింపుకు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మోడల్ కోడ్ అమలు పై ప్రతి రోజు నివేదికలు సమర్పించాలని సూచించారు. లౌడ్ స్పీకర్ లు, రోడ్ షో లకు నిర్దేశిత సమయం లోగా ముగించాలని తెలిపారు. కొత్త పథకాలు శంకుస్థాపనలు, ప్రారంభం చేయవద్దని తెలిపారు. కరపత్రాలు పోస్టర్ లపై ప్రచురణకర్త పెరు, కాపీలు ముదిరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో 247 హెల్ప్ లైన్, ఫిర్యాదుల పరిష్కార సెల్ ఏర్పాటు చేసి పౌర సరఫరాల సంస్థ డి.ఎం.ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన నుండి ఎన్నికల ఖర్చు నమోదు చేయాలని, నిర్ణీత ప్రొఫార్మా ప్రకారం ఎన్నికల లో ప్రచార వ్యయం సమర్పించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు.పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ. భవనాలు పాఠశాలల్లో సౌకర్యాలు పరిశీలించాలని అన్నారు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను మరోమారు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ హాల్ లను గుర్తించాలని అన్నారు. కాగా, ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్ పి.సి. ఈ. ఓ వెంకటరెడ్డి, డి.పి. ఓ పార్థ సారథి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

అభివృద్ధికి ఎవరైనా అడ్డుపడితే తాటతీస్తా

ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30ప్రజా జ్యోతి** గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం మదనాపురం గ్రామంలో పార్టీ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా గ్రామానికి ఎటువంటి అభివృద్ధి జరగలేదని,ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే గ్రామాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు కేటాయించామని,నియోజకవర్గానికి ఇప్పటివరకు దాదాపు 1000 కోట్లు కేటాయించబడ్డాయన్నారు. డాక్టర్ మెత్తగా ఉన్నాడు ఏం చేస్తాడు అని కొందరు అనుకున్నా,నేను కేవలం అభివృద్ధి గురించే ఆలోచిస్తానని కార్యకర్తలు నాయకులు ఎవరైనా అభివృద్ధి మార్గంలో అడ్డుపడితే తాటతీస్తానని హెచ్చరించారు.ప్రజల అభివృద్ధి, గ్రామాల ప్రగతికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు ,మాజీ ఎంపీపీ పర్వతాలు, మాజీ సర్పంచ్ వంశవర్ధన్ రావు,రమణ గౌడ్, నాగేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కృషి

-జిల్లా కేంద్రంలో అభివృద్ధి దిశగా పరుగులు

-నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గారి కృషితో 10.80 కోట్ల రూపాయలతో నియోజకవర్గ ప్రజల అవసరాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో ఇప్పుడున్న బస్ స్టాండ్ తో పాటు అత్యాధునిక హంగులతో మరో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,సంభందిత శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నర్వలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

ప్రైజ్ మనీలను అందుకున్న ఆయా కాలనీలా మహిళలు






**నర్వ సెప్టెంబర్30(ప్రజాజ్యోతి)** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని యువత సహకారంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు , ఈ సందర్భంగా గ్రామంలోని ఆయా కాలనీలకు చెందిన విద్యార్థులు, మహిళలు, బతుకమ్మలతో గ్రామపంచాయతీ వద్దకు చేరుకొని బతుకమ్మ పాటలతో బుడ్డెమ్మలు వేస్తూ పాటలు పాడారు, ఈ సందర్భంగా చిన్నారులు బతుకమ్మ వేషాధారలతో జనాన్ని ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తలపై ఎత్తుకొని గ్రామపంచాయతీ వద్దకు చేరుకొని ఆటపాటలతో ఆలరింపజేశారు, ఈ సందర్భంగా మొదటి బహుమతిగా పదివేల రూపాయలను గజలమ్మ కాలనీకి చెందిన మహిళలు అందుకున్నారు, రెండవ బహుమతి 5000 రూపాయలను వాల్మీకి కాలనీకి చెందిన మహిళలు అందుకున్నారు, మూడవ ప్రైజ్ మనీ గా 3 వేల రూపాయలను, కర్రెమ్మ గుడి వాడలకు సంబంధించిన మహిళలు అందుకున్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, గ్రామస్తులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి, దండు అజయ్, ఆవిల్ల నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి:

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్30:**రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్థానిక సంస్థ ల ఎన్నికల నిర్వహణ పై అదనపు రెవిన్యూ కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని,ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని అన్నారు.నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్ణిత ఫార్మాట్ లో సమర్పిచాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు.పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో మాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్,ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ,మెటీరియల్ మేనేజ్మెంట్,




ఎక్స్పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్లైన్ కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్కాస్టింగ్ తదితర విభాగాల వారీగా సంబంధిత నోడల్ అధికారులు,జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు.ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలి. శాంతియుత, స్వేచ్ఛాత్మక మరియు పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారుల తీరుపై ఎలాంటి విరోధాలు వచ్చినా, కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, జెడ్పీ సీఈఓ మొగులప్ప, సీపీ వో యోగానంద్, నోడల్ అధికారులు ఎం. ఏ. రషీద్, రెహమాన్, వెంకటేష్, సైదులు పాల్గొన్నారు.


# స్థానిక సంస్థల ఎన్నికలకు రాజకీయ నాయకులు సహకరించాలి





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్30:** నారాయణపేట జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాలపై కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో ఎస్ డీ సి రాజేందర్ గౌడ్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి లోని నిమయ నిబంధనలను క్లుప్తంగా వివరించారు.ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జెడ్పీ సీఈఓ మొగులప్ప,డీఎస్పీ నల్లపు లింగయ్య, రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ వివిధ విభాగాల అధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 30:**సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా మహిళా శిశు సంక్షేమ శాఖ వివిధ భాగాల శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గద్వాల జిల్లా సంక్షేమ అధికారి డీ. సునంద హాజరై బతుకమ్మకు పూజా కార్యక్రమాలు నిర్వహించి సద్దుల బతుకమ్మ వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన ఆడపిల్లల పండుగ బతుకమ్మ అనే పదానికి అర్థం.బతుకు అమ్మ అంటే జీవం ఇచ్చే తల్లి ఇది సాధారణంగా దసరా పండుగకు ముందు తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటార్ అని తెలిపారు.ఆడపిల్లల యొక్క రక్షణ సంరక్షణ కోసం మరియు బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఈ బతుకమ్మ పండుగ ప్రతి అడ పడుచు ఇంట్లో వెలుగులు నింపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసీ సహదేవుడు, శైలజ,డిసిపిఓ నరసింహ, ఐసీపీఎస్ సిబ్బంది,చిల్డ్ లైన్ సిబ్బంది,సఖి సిబ్బంది,భరోసా సిబ్బంది, బాల సాధనం సిబ్బంది మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న దుర్గాదేవి ప్రత్యేక పూజలుజి



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్చేంజ్ పక్కనగల రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్1 మరియు 2 లలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా 9 రోజు అమ్మ వారి ప్రత్యేక అలంకరణ తో పూజలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణాల మధ్య వైభవంగా నిర్వహించారు.మంగళవారం శ్రీ మహ దుర్గా దేవి గా కాలనీ మహిళలు అమ్మవారిని అలంకరించారు.పూజారి జి.శ్రీనివాస్ శర్మ,అయ్యప్ప దేవాలయం పూజారి గవ్వమటం విజయ్ కుమార్ శాస్త్రి లు శాస్త్రోక్తంగా వేదమంత్రాలమధ్య కాలనీ రోడ్ నెంబర్ 2లో రాములు, మహేశ్వరి దంపతులు, రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1లో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో కృష్ణ, హైమావతి దంపతులతో ప్రత్యేక పూజలు జరిగియాయి.ప్రదోషవేల లో మహిళలచే సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక విశేష నైవేద్యాలు సమర్పణ చేసి,భక్తులకు వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాధిక, సాయి తేజ, నాగమణి, రేనమ్మ ,అలివేల, రామేశ్వరి సువర్ణ, యాదమ్మ, ఇందిరమ్మ, యశోద, కవిత, మాలిని,కందికొండ గీత, వెంకటమ్మ, పద్మ, వేణు గౌడ్, ఉదయ్ కిరణ్, శ్రీనివాసులు, చిన్నయ్య, నారాయణ, బాలస్వామి, కురుమయ్య, భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో పారదర్శక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

-రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
-మూడు విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు
-రాజకీయ పార్టీలకు అవగాహన సమావేశాలు
-పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు
-ఎన్నికల పారదర్శకతకు మీడియా పాత్ర కీలకం
-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ : 30 సెప్టెంబర్ ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో జరగనున్నాయని స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ హాల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి,సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిందని,మొదటి విడతలో పది మండలాల జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికలకు, అక్టోబర్ 9 న నోటిఫికేషన్ వస్తుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని,అక్టోబర్ 23న, మొదటి విడత పోలింగ్ జరుగుతుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13వ, తేదీ నుండి 15వ, తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 27 న, 2వ, విడత పోలింగ్ జరుగుతుందని నవంబర్ 11న, ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని అన్నారు.గ్రామ పంచాయతీ ఫేజ్ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21వ,తేదీ నుండి 23వ, తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, నవంబర్ 4న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఫేజ్ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 25వ,తేదీ నుండి 27వ, తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, నవంబర్ 8న, రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మొదటి,రెండవ విడతలలోనూ ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 మధ్యాహ్నం 2.00 గంటల నుండి కౌంటింగ్ జరిపి ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని, జిల్లాలోఎంపిటిసి, జడ్పిటిసిలకు సంబంధించి మొదటి విడతలో 115 ఎంపిటిసి స్థానాలకు, 10 జెడ్పిటిసిలు బిజినపల్లి, నాగర్ కర్నూల్, తిమ్మాజిపేట, తాడూరు, తెలకపల్లి, కల్వకుర్తి, ఊరుకొండ,వెల్దండ,వంగూరు,చారకొండ 10 జెడ్పిటిసిలు, రెండో విడతలో 99 ఎంపీటీసీలు 10 జెడ్పిటిసిలు అచ్చంపేట, అమ్రాబాద్, లింగాల, బల్మూరు, పదర, ఉప్పునుంతల, కొల్లాపూర్, కోడెర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి 10 జడ్పిటిసిల ఎన్నికల నిర్వహణతో బ్యాలెట్ బాక్సులు ఎన్నికల సిబ్బంది నియామకం మొదటి విడత శిక్షణ తరగతులను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు మూడు విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.మొదటి విడతలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్ నియోజక వర్గాల పరిధిలోని బిజినపల్లి, నాగర్ కర్నూల్, తిమ్మాజిపేట, పెంట్లవెల్లి, కొల్లాపూర్, కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల పరిధిలోని 151 గ్రామ పంచాయతీల్లో, రెండో విడతలో అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలోని అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, లింగాల్, పదర, ఉప్పునుంతల, చారకొండ మండలాల్లోని 158 గ్రామపంచాయతీల్లో ఎన్నికల నిర్వహణ జరగనుందని, అదేవిధంగా మూడో విడతలో కల్వకుర్తి, నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని, కల్వకుర్తి, ఊరుకొండ, వెల్దండ, వంగూర్, తాడూర్, తెలకపల్లి 151 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు నిర్వహణకు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన బాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉన్నట్లు వివరించారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లతో పాటు వివిధ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణ రాజకీయ పార్టీల ప్రచారం,ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చు తదితర అంశాలపై ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి ఉండేలా పార్టీలకు అవగాహన కల్పించడం, జరిగిందన్నారు.ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు మొదటి విడతలో 10 జడ్పిటిసి స్థానాలు,115 ఎంపీటీసీ స్థానాలకు 657 పోలింగ్ కేంద్రాల్లో 3,41964 ఓటర్లుగా నమోదై ఉన్నారని, రెండో విడతలో 10 జడ్పిటిసి స్థానాలకు, 99 ఎంపీటీసీ స్థానాలకు 571 పోలింగ్ కేంద్రాల్లో 3,05378 మంది ఓటర్లు ఉన్నారని అందుకు కావలసిన పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటులు తదితర అంశాలపై అధికార యంత్రాంగం కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరగడానికి మీడియా ప్రతినిధుల సహకారం అత్యంత కీలకమని అన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను ప్రజలకు స్పష్టంగా తెలియజేయడంలో, ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన కల్పించడంలో, తప్పుడు ప్రచారాలను అరికట్టడంలో మీడియా పాత్ర కీలకమని కలెక్టర్ అన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రవిత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో జూనియర్ కళాశాల గ్రౌండ్ సరికొత్త శోభను సంతరించుకుంది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. మహిళా అధికారులు, మహిళా ఉద్యోగులు గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. మెప్మా,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, ఉద్యాన శాఖ, డి.ఆర్.డి. ఓ వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో జూనియర్ కలశాల మైదానం అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 21 నుండి బతుకమ్మ వేడుకలు ప్రతి రోజు కొన్ని శాఖల కు చెందిన మహిళలు పాల్గొని బతుకమ్మ వేడుకలు విజయవంతం గా నిర్వహించారు ఈ వేడుకలలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.